క్లుప్తంగా

జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు మేలు



వనపర్తిటౌన్: జీఎస్టీ తగ్గింపుతో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశ లాభం చేశారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ అన్నారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి నివాసంలో పీఎం మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం, మాజీజిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, కార్యాలయ కార్యదర్శి ఆగపోగు కుమార్, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, మండల మాజీ యువమోర్చా అధ్యక్షుడు వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరించాలి

కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి గ్రామ సమీపంలో వాల్మీకి ఆలయ అభివృద్ధి కోసం వాల్మీకి సోదరులు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డిని ఆయన స్వగ్రామమైన దమగ్నాపూర్‌లో కలిసి ఆలయానికి అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వ సహకారం అందించాలని కోరారు. అభివృద్ధికి తగిన సహకారం అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. వారిలో బలరాం, రాములునాయుడు, గోకరయ్య, భీమన్ననాయుడు, బాజగిరన్న, చెంద్రాయుడు, ప్రవీణ్, ఆటోరాములు, కుర్మన్న, మహేందర్ నాయుడు ఉన్నారు.

బీసీలపై చిత్తశుద్ధి చాటుకున్న సీఎం

మదనాపురం: బీసీలపై 42శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో కల్పించడం సీఎం రేవంత్‌రెడ్డి బీసీల పట్ల తన చిత్తశుద్ధి చాటుకున్నారని మాజీ ఎంపీపీ అక్కల అనసూయమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో ఏ నాయకుడు ఏ ముఖ్యమంత్రి తీసుకొని విధంగా రేవంత్ సర్కారు బీసీల పట్ల ప్రేమతో పనిచేస్తుందని ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి సన్మానం



గోపాల్‌పేట: మండలంలోని చాకల్‌పల్లి గ్రామానికి చెందిన గగనం నారాయణ, లక్ష్మి దంపతుల కూతురు భవాని ఇటీవల మహబూబాబాద్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆదివారం భవాని ఇంటికివెళ్లి సన్మానించారు. నిరుపేద కుటుంబానికి చెందిన భవాని ఎంబీబీఎస్ సీటు సాధించడం గొప్పవిషయమన్నారు. 1 తరగతి నుంచి ఏడువరకు చాకల్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాల, ఏడు నుంచి పదోతరగతి వరకు జెడ్పీ ఉన్నత పాఠశాలలో గోపాల్‌పేట, ఇంటర్ మహబూబ్‌నగర్ రిషి కాలేజీలో పూర్తి చేసింది.

మహానంది జాతీయ పురస్కారం అందజేత



వనపర్తి రూరల్: కడుకుంట్ల గ్రామంలోని ఆంజనేయ ఆలయంలో పురోహితుడిగా పనిచేస్తున్న బ్రహ్మశ్రీ శ్రీహరి ఆచార్యకు జాతీయ పురస్కారం లభించింది. ఆదివారం తెలుగు సాంస్కృతి సాహితీ సేవాట్రస్టు హైదరాబాద్ వారిచే శ్రీహరికి మహానంది జాతీయ పురస్కారం అందజేసి సత్కరించారు.

కొనసాగుతున్న వైద్యశిబిరం



కొత్తకోటరూరల్: మండలంలోని అమడబాకుల గ్రామంలో సేవాపక్వాడ్‌లో భాగంగా రాహుల్ మల్టీ స్పెషాలిటీ హాస్పటిలాటీ సౌజన్యంతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచితవైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డి, రుషికేష్‌రెడ్డి ప్రారంభించారు. శిబిరంలో దాదాపు 200మంది రోగులకు వైద్యసేవలతో పాటు మందులను అందజేశామన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ఎద్దుల రాజవర్ధన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భరత్‌భూషణ్, హాస్పిటల్ సిబ్బంది శివకేశవరెడ్డి, నవీన్‌కుమార్, మండల అధ్యక్షుడు చీర్లనరసింహా, మండలప్రధాన కార్యదర్శి విక్రమ్‌గౌడ్ పాల్గొన్నారు.

కంకర పోశారు.. బీటీ మరిచారు

- రోడ్డు మరమ్మతు, బీటీ రీనివల్‌కు రూ.2.80 కోట్లు మంజూరు
- రెండేళ్లు కావొస్తున్న పూర్తికాని పనులు
- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు



ఖిల్లాఘనపురం వెళ్లే రోడ్డుకు కంకరపోసి వదిలేసిన కాంట్రాక్టర్

ఖిల్లాఘనపురం: మండలకేంద్రం నుంచి పర్వతాపురం, మామిడిమాడ, సల్కెలాపురం గ్రామాల మీదుగా భూత్పూర్ మండలం వెల్కిచెర్ల గ్రామానికి వెళ్లేందుకు ఏర్పాటుచేసిన బీటీ రోడ్డు పూర్తిగా పాడై గుంతలు ఏర్పడ్డాయి. ప్రజలవినతి మేరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ కాంట్రాక్టర్ ఇప్పటివరకు పనులు పూర్తిచేయడం లేదు. దీంతో రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతూ, ఇబ్బందులు పడుతూ వెళ్తున్నారు.

రోడ్డు పనులకు రూ.2.80 కోట్ల నిధులు..

ఖిల్లాఘనపురం నుంచి పర్వతాపురం, అప్పారెడ్డిపల్లి అడ్డరోడ్డు, మామిడిమాడ తదితర గ్రామాల మీదుగా ఆర్అండ్‌బీ రోడ్డు ఉంది, రహదారి పూర్తిగా పాడైపోవడంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేశారు. మండలకేంద్రం నుంచి మామిడిమాడ శివారు వరకు ఆరు కిలోమీటర్ల రోడ్డుపనుల కోసం ప్రభుత్వం రూ.2.80కోట్ల ఆర్అండ్‌బీ నిధులు మంజూరు చేశారు. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్‌ను ప్రజలు నిలదీసినప్పుడు, పత్రికల్లో వార్తలు వచ్చినప్పుడు మాత్రమే ఓ సారి గుంతలు పూడ్చడం, ఓ సారి మొర్రం వేయడం, ఓ సారి మెటల్ వేసి వదిలేశారు. రోడ్డు పనులకు సంబంధించిన టెండర్‌ను కాంట్రాక్టర్ దక్కించుకుని రెండేళ్లు పూర్తవుతోంది. కాని రోడ్డు పనులు మాత్రం పూర్తి కావడం లేదు.

నిత్యం ప్రమాదాలు..

మండలకేంద్రం నుంచి పలు గ్రామాలకు వెళ్లే రోడ్డు పనులు అసంపూర్తిగా చేసి వదిలేయడంతో మొత్తం మెటల్ తేలి గుంతలు ఏర్పడ్డాయి. పలు గ్రామాలకు వెళ్లే వాహనదారులు కంకరరోడ్డుపై మోటర్ సైకిల్లు అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎదురెదురుగా రెండుపెద్ద వాహనాలు వస్తే వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు పనులువెంటనే పూర్తి చేయించాలని కోరుతున్నారు.



కంకరరోడ్డుపై ఏర్పడిన గోతులు

ఇబ్బందులు పడుతున్నాం..



మండల కేంద్రానికి నిత్యం ఎన్నోపనుల కోసం వెళ్తుంటాం. రోడ్డు పనులు అసంపూర్తిగా వదిలేయడంతో ఇబ్బందులు పడుతూ వెళ్తున్నాం. కంకర, గుంతలు ఉండటంతో ఎప్పుడు పడిపోతామో తెలియడం లేదు. ఉన్నతాధికారులు అధికారులు స్పందించాలి.

– గోవర్ధన్‌రెడ్డి, పర్వతాపురం గ్రామం

త్వరలో బీటీ వేయిస్తాం..



ఖిల్లాఘనపురం నుంచి సల్కెలాపురం, మామిడిమాడ, పర్వతాపురం తదితర గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్డును కాంట్రాక్టర్ అసంపూర్తిగా వదిలేశాడు. కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు పూర్తి చేసి బీటీ రీనివల్ కోట్ వేసేలా చర్యలు తీసుకుంటాం.

– రాకేష్, ఆర్అండ్‌బీ, ఏఈ వనపర్తి

గ్రూప్–2 అభ్యర్థులకు అభినందనల వెల్లువ

నాయబ్ తహసీల్దార్‌గా అజయ్‌కుమార్‌రెడ్డి ఎంపిక



చిన్నంబావి/వీపనగండ్ల: టీజీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్–2 తుది జాబితాలో వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామానికి చెందిన జనుంపల్లి అజయ్‌కుమార్‌రెడ్డి రాష్ట్రస్థాయిలో 17వ ర్యాంక్, జోగులాంబ జోన్ (ఉమ్మడి మహబూబ్‌నగర్)లో 1వ ర్యాంక్ సాధించి నాయబ్ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. ప్రస్తుతం చిన్నంబావి తహసీల్దార్ కార్యాలయంలో ఏఎస్ఓగా పనిచేస్తున్నారు.

కుటుంబ నేపథ్యం..

కల్వరాల గ్రామానికి చెందిన అజయ్‌కుమార్‌రెడ్డి తండ్రి సత్యశీలారెడ్డి వ్యవసాయ వృత్తి, తల్లి కవిత గృహిణిగా ఉన్నారు. పెబ్బేరుకు చెందిన ఆయన తాత కారెడ్డి బాల్‌రెడ్డి గెజిటెడ్ హెచ్ఎంగా ఉన్నారు. ఇప్పటికే 6 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అజయ్ నిరుద్యోగ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కల్వరాల గ్రామస్తులు, బంధుమిత్రులు, తోటి ఉద్యోగులు ఆయన విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభినందనలు తెలిపారు.

ఏఎస్ఓగా ఉద్యోగం



కుమారుడికి స్వీట్ తినిపిస్తున్న తల్లిదండ్రులు

వనపర్తిటౌన్: వనపర్తి పట్టణంలోని నాయీబ్రాహ్మణ కుటుంబానికి చెందిన నవీన్‌కుమార్ గ్రూప్–2లో 627వ, ర్యాంక్‌తో ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏఎస్ఓ)గా ఉద్యోగం సాధించడంతో ఆదివారం వారి తల్లిదండ్రులు రామస్వామి, బాలమణి కుమారుడికి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ.. క్షౌ రవృత్తి, దినసరి కూలీ చేసుకుంటూ పిల్లలను చదివించామన్నార. ఆశయాలకు తగట్టుగా కుమారుడు క్రమశిక్షణతో చదువుకొని ఉద్యోగం సాధించడం పట్టలేనంత సంతోషంగా ఉందని చెప్పారు.

ఒకే గ్రామంలో ఇద్దరికి ఉద్యోగాలు





అమరచింత: గ్రూప్–1, గ్రూప్–2 ఫలితాల్లో మండలంలో ఈర్లదిన్నె గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు డీఎస్పీగా, మరొకరు అసిస్టెంట్ లేబర్‌ఆఫీసర్‌గా ఉద్యోగ నియామక పత్రాలను అందుకున్నారు. గ్రామానికి చెందిన చుక్క రవి ఆదివారం వెలువడిన గ్రూప్–2 ఫలితాల్లో 243వ ర్యాంకును సాధించి అసిస్టెంట్ లేబర్‌ఆఫీసర్‌గా నియమాక పత్రం అందుకున్నాడు. అదే గ్రామానికి చెందిన సూర్యప్రకాష్‌రెడ్డి గ్రూప్–1 ఫలితాల్లో సత్తా చాటి సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా డీఎస్పీగా ఉద్యోగ నియామక పత్రాన్ని అందుకున్నాడు. సూర్యప్రకాష్ ప్రాథమిక విద్యాభ్యాసం ఆత్మకూర్ పట్టణంలో కొనసాగించి హైదరాబాద్‌లోని వీఎస్ఆర్ విజ్ఞానజ్యోతి కళాశాలలో బీటెక్ పూర్తి చేశాడని తల్లిదండ్రులు వసంత్‌రెడ్డి, శాంతాదేవి తెలిపారు. ప్రతిభ కనబర్చి ఉద్యోగాలు సాధించడం హర్షణీయమని ఈర్లదిన్నె గ్రామ ప్రజలు తెలిపారు.

ఎక్సైజ్ ఎస్ఐగా పిన్నంచర్ల యువకుడు



ఆత్మకూర్: గ్రూప్–2 ఫలితాల్లో మండలంలోని పిన్నంచర్ల గ్రామానికి చెందిన యువకుడు మనోహర్ సత్తా చాటాడు. ఆదివారం విడుదలైన ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికై కన్నవారి కలలను నిజం చేశాడు. గ్రామానికి చెందిన కుమ్మరి లక్ష్మన్న, ఇంద్రమ్మ కుమారుడు మనోహర్ ఆరేళ్లుగా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా గద్వాలలో విధులు నిర్వహిస్తున్నాడు. అయితే గ్రూప్–2పై ఇష్టంతో పట్టుదలతో చదివి ఎక్సైజ్ ఎస్ఐ ఉద్యోగం సాధించాడు. దీంతో తల్లిదండ్రులతో పాటు సీపీఎం, సీపీఐ నాయకులు రాబర్టు, బుచ్చన్న, రాజు, ట్రాన్స్‌కో కాంట్రాక్టర్ విజయ్, గ్రామస్తులు మనోహర్‌ను అభినందించారు.

దేశం కోసం భగత్‌సింగ్ స్ఫూర్తిదాయకం



వనపర్తిలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

వనపర్తి రూరల్: దేశ స్వాతంత్రం, సమసమాజ ఆశయం కోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్ స్ఫూర్తి ప్రజలకోసం పనిచేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ జయంతిని సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యురాలు కళావతమ్మ, శ్రీరామ్, గోపాలకృష్ణ, జయమ్మ, శిరీషా, జయశ్రీ,వంశీ పాల్గొన్నారు.

పాన్‌గల్: మండలంలోని రేమద్దుల గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ.జబ్బార్, గ్రామ నాయకులు గుంటి వెంకటయ్య, భగత్, నిరంజన్, కె.వెంకటయ్య, బాల్‌రెడ్డి, ఎండీ.ఖాజా, బాలకిష్టయ్య, నర్సింహా, శివరాజు, బాలకృష్ణకుమార్, మండ్ల నిరంజన్, శేఖరయ్య పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: యువ విప్లవకారుడు, త్యాగశీలి భగత్‌సింగ్ జయంతిని ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి నిక్సన్ మాట్లాడారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు కే.వెంకటయ్య, పి.రాములు, బి.నరసింహా, కే.రాజు, కే.బాలకృష్ణ, జి.రవి, గోపాల్‌రాముడు, ఎస్.శేఖర్ పాల్గొన్నారు.

ఆత్మకూర్: దేశంకోసం ప్రాణాలర్పించిన ధీరుడు భగత్‌సింగ్ అని సీపీఐ జిల్లాకార్యదర్శి విజయరాములు, జిల్లా నాయకులు మోష, భరత్ అన్నారు. భగత్‌సింగ్ జయంతిని సీపీఐ, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మూలమల్ల ని ర్వహించారు. కార్యక్రమంలో భీమన్న, గోవర్ధన్, రాజశేఖర్ రెడ్డి, సహదేవ్, రాజు, సుధాకర్, సత్యన్న, లక్ష్మన్న, చెన్నప్ప, బుచ్చన్న, జీవరత్నం పాల్గొన్నారు.

అమరచింత: భగత్‌సింగ్ స్ఫూర్తితో నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ అన్నారు. భగత్‌సింగ్ జయంతిని కొంకన్వానిపల్లెలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కేటీఆర్ ప్రజాగర్జనకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



కేటీఆర్ సభకు బీఆర్ఎస్ శ్రేణులతో నిరంజన్‌రెడ్డి

వనపర్తి విద్యావిభాగం: అచ్చంపేటలో నిర్వహించిన కేటీఆర్ ప్రజాగర్జన సభకు మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వందలాది వాహనాలతో, కార్యకర్తలతో కలిసి భారీ కాన్వాయ్‌తో బయలుదేరారు. బీఆర్ఎస్ జెండాలను ఊపుతూ శ్రేణులు ఊరేగింపుగా బయలుదేరి వెళ్లారు.

పాన్‌గల్: అచ్చంపేటలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ బహిరంగసభకు మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. మండలకేంద్రం నుంచి మాజీ ఎంపీపీ మామిళ్ళపల్లి శ్రీధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరసాగర్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయక్ ఆధ్వర్యంలో కొల్లాపూర్ తరలివెళ్లి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి బీఆర్ఎస్ నాయకులు ర్యాలీగా అచ్చంపేటకు తరలివెళ్లారు. జ్యోతినందర్‌రెడ్డి, అడ్వకేట్ రవికుమార్, వెంకటయ్యనాయుడు, రాజేశ్‌రెడ్డి, తిల కేశ్వర్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, చంద్రూనాయక్ ఉన్నారు.

గోపాల్‌పేట: ఆదివారం అచ్చంపేటలో నిర్వహించిన ప్రజాగర్జన సభకు మండల కేంద్రం నుంచి బీఆర్ఎస్ నాయకులు ఉత్సాహంగా తరలివెళ్లారు. సభకు మండల అధ్యక్షుడు బాలరాజు ఆధ్వర్యంలో భారీఎత్తున తరలివెళ్లారు. గోపాల్‌పేట మండలంతో పాటు రేవల్లి నుంచి భారీఎత్తున తరలివెళ్లారు.

స్పోర్ట్స్‌స్కూల్‌కు ఎంపికైన విద్యార్థినికి సన్మానం



గీతాంజలిని సన్మానిస్తున్న కనిమెట్ట గ్రామస్థులు

కొత్తకోట రూరల్: మండలంలోని కనిమెట్ట గ్రామానికి చెందిన వాకిటి పరుశరాం, మంజుల దంపతుల కూతురు వాకిటి గీతాంజలి హైదరాబాద్‌లోని హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్లో 4వ తరగతిలో ప్రవేశం కోసం ఎంపికైంది. గీతాంజలి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడాపోటీల్లో 9 విభిన్న క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, స్పోర్ట్స్ స్కూల్ అథారిటీ ఎంపికలో అవకాశం పొందింది. అనంతరం గీతాంజలని, తల్లిదండ్రులను గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు గాధం పరమేష్, వాకిటి పరశురాం, సురేష్, మందబాబు, శ్రీనివాస్ రెడ్డి, మన్నెంకొండ తదితరులు ఉన్నారు.

సమయానికి అంబులెన్స్ రాక అవస్థలు

గోపాల్‌పేట: రోడ్డు ప్రమాదాలు జరిగితే అంబులెన్స్ సమయానికి రాకపోవడం బాధాకరమైన విషయమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీ అతి సమీపంలో ఆదివారం సాయంత్రం 7.30లకు పొలికెపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని గుర్తుతెలియని ఓ ఆటో వెనకాల నుంచి ఢీకొట్టి వెళ్లిపోయింది. దీంతో అతడి కాలు విరిగిపోయింది. స్థానికులు గమనించి అంబులెన్స్‌కు ఫోన్‌కాల్ చేశారు. సుమారు 40నిమిషాల పాటు అంబులెన్స్ ఘటనా స్థలానికి రాకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనాస్థలంలో బాధితుడు తీవ్ర మనోవేద న పడుతుంటే ప్రజలు చూడలేక చలించిపోయారు. అంబులెన్స్ అందుబాటులో లేకపోవడం ప్రభుత్వ వైఫల్యమేనని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

వీపనగండ్ల: కల్వరాలకు చెందిన చిట్టెమ్మకు మంజూరైన రూ.55వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మాజీఉపసర్పంచ్ రాముడు ఆదివారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. మంజూరు చేయించిన మంత్రిజూపల్లి, మంజూరుకు కృషి చేసిన జిల్లా ప ర్యాటక శాఖ అధికారి నర్సింహకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సకాలంలో వైద్యం అందక బాలిక మృతి..

వనపర్తి రూరల్: సకాలంలో వైద్యం అందక బాలిక మృతి చెందిందని కుటుంబసభ్యులు ప్రైవేట్ ఆసుపత్రి ఎదుట ఆందోళన చేసిన ఘటన ఆదివారం పెబ్బేరు పట్టణంలో చోటుచేసుసుకుంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వీపనగండ్ల మండలం గోవర్ధన్‌గిరి గ్రామానికి చెందిన రాముడు శిరీష కూతురు రమ్య(5) ఆదివారం తెల్లవారు జామున కడుపు నొప్పిన బాధపడుతుండ గా వారు చిన్నారని చికిత్స నిమిత్తం పెబ్బేరు పట్టణంలోని జననీ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఎక్సరే తీసి పేగు మడత పడిందని వారికి తెలిపారు. నొప్పి బాగా ఉండడంతో ఇంజక్షన్ చేశారు. అప్పటికీ నొప్పి తక్కువ కాక పోవడంతో వేరే ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. వెంటనే వారు అంబులెన్సులో మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందిందని తెలుపడంతో వైద్యులు సరైన వైద్యం అందకనే రమ్య మృతి చెందిందని బంధువులు ఆరోపిస్తూ ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. కొంతమంది నాయకుల సమక్షంలో బాధితులకు నచ్చజెప్పి కొంత డబ్బులు చెల్లించడంతో ఆందోళన విరమించారు. ఈ విషయంపై ఆసుపత్రి వైద్యులు జయచంద్రుడిని వివరణ కోరగా బాలిక ఆసుపత్రి వచ్చేసరికి తీవ్ర కడుపునొప్పితో బాధపడుతుంటే దానిని గమనించి మహబూబ్‌నగర్‌కు రెఫర్ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. కానీ చిన్నారి మృతి మేము కారణం కాదని ఆయన తెలిపారు.

గౌరవ అధ్యక్షుడిగా మహేష్

ఖిల్లాఘనపురం: రాష్ట్ర ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా టీపీసీసీ స్పోక్ పర్సన్ డా.కొనగాల మహేష్ ఎంపికపై అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మన్యంకొండ ఆదివారం హర్షం వ్యక్తం చేశారు.

బీజేపీ శ్రేణులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

ఆత్మకూర్: హిందూసంఘాల ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో పోలీసులు ఉద్దేశపూర్వకంగా బీజేపీ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శాంతకుమార్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశమై సీఐ శివకుమార్‌తో వివరాలను తెలుసుకున్నారు. విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 4వ తేదీ వినాయక నిమజ్జనం సందర్భంగా ఇతర వర్గానికి చెందిన వారు జెండాలు కట్టడం వల్ల నిరసన చేపట్టామన్నారు. పోలీసులు కేవలం బీజేపీ కార్యకర్తలను మా త్రమే టార్గెట్‌చేసి కేసులను నమోదు చేయడమేమిటన్నారు. సమావేశంలో అశోక్‌జీ, నంబిరాజు, అశోక్‌భూపాల్, లావణ్య, ఆంజనేయులు, హరీష్, ఎల్లన్న ఉన్నారు.

బైక్‌ను ఢీకొన్న ఆటో.. వ్యక్తికి తీవ్ర గాయాలు

కొత్తకోట రూరల్: బైక్ వెళ్తున్న ఓ వక్తిని ఎదురుగా వస్తున్న ఆటోఢీ కొనడంతో తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం కొత్తకోటలో ట్రెండ్స్ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు, క్షతగాత్రుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. వనపర్తి పట్టణ కేంద్రానికి చెందిన ఫయాజ్ కుటుంబంతో కలిసి కొత్తకోటలో నివాసం ఉంటూ ఓ ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండేవాడు. కుమారుడు మౌజాన్‌తో కలిసి ఇంటి నుంచి బైక్‌పై పనినిమిత్తం బయటకు వెళ్లి పనిముగించుకుని తిరిగి కుమారుడితో కలిసి ఇంటికి వెళ్తుండగా ఆటోడ్రైవర్ నిర్లక్ష్యంగా ఎదురుగా వచ్చి బైక్‌ను ఢీకొనడంతో తండ్రి కొడుకులు ఇద్దరు కిందపడిపోయారు. దీంతో ఫయాజ్‌కు తీవ్ర గాయాలు కాగా మౌజాన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు 108లో జిల్లా ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన డాక్టర్లు మెరుగైన చికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రికి తరలించినట్టు కుటుంబసభ్యులు తెలిపారు. ప్రమాదంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ ఆనంద్ తెలిపారు.

మహాచండీదేవిగా అమ్మవారి దర్శనం



కొత్తకోట కన్యకాపరమేశ్వరి ఆలయంలోని మహాచండీగా..



కొత్తకోట :అంబాభవాని ఆలయంలో అర్ధనారీశ్వరిగా



అమరచింత కాళీకాలయంలో మహాచండీదేవిగా..



ఖిల్లాఘనపురంలో శాకాంబరి దేవిగా..



ఆత్మకూర్‌లో కన్యకాపరమేశ్వరి ఆలయంలో ..

సాక్షి, నెట్‌వర్క్: ■ ఆత్మకూర్: దేవి శరన్నవరాత్రి సందర్భంగా మహాచండీదేవిగా భక్తులు అలంకరించారు. పట్టణంలోని నీలకంఠేశ్వరస్వామి, కేశవస్వామి, స్వర్ణకారుల, బాలబ్రహ్మేశ్వరస్వామి, కోట్లాంజనేయస్వామి, అష్టలక్ష్మి ఆలయంలో, వాల్మీకినగర్‌లో, బీసీకాలనీలో అమ్మవారు మహాచండీదేవిగా దర్శనమిచ్చారు. కన్యకాపరమేశ్వరి ఆలయంలో కాత్యాయనిదేవిగా అలంకరించారు.

■ ఖిల్లాఘనపురం: మండలంలో ఆయా గ్రామాల్లో శాకాంబరిదేవిగా భక్తులు అలంకరించారు. అభిషేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు.

■ వనపర్తి రూరల్: జిల్లా కేంద్రంలో కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రీ రాజరాజేశ్వరిదేవిగా అలంకరించారు. చిట్యాల గ్రామంలోని శివాలయంలో మహాచండీదేవిగా అలంకరించారు.

■ పాన్‌గల్: మాందాపూర్, అన్నారం, రాయినిపల్లి, తెల్లరాళ్ళపల్లి, గోప్లాపూర్, కేతేపల్లి కన్యకాపరమేశ్వరీ ఆలయంలో మహాశండేశ్వరి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అమరచింత: పట్టణంలోని శ్రీకృష్ణనగర్‌లోని కాళీకామాత, విఘ్నేశ్వర భవానినగర్‌లో మహాచండీదేవిగా అలంకరించారు. జమ్ములమ్మ ఆలయంతో పాటు శివచౌడేశ్వరి ఆలయంలో పూజలు చేశారు.

■ కొత్తకోట రూరల్: పట్టణంలో అంబభవానీ ఆలయంలో అర్ధనారీశ్వరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా కన్యకాపరమేశ్వరి ఆలయంలో మహాచండీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కానాయపల్లి దత్తకోటిలింగేశ్వరస్వామి ఆలయంలో 108 కళశాలకు పసుపు కుంకుమార్చనలు నిర్వహించారు.



కోటిలింగేశ్వరస్వామి ఆలయంలోని కళాశాలతో అభిషేకం చేస్తున్న అర్చకులు



పెబ్బేరులో కన్యకాపరమేశ్వరి ఆలయంలో..



చిట్యాల శివాలాయం లో మహాచండీగా..



ఆరేపల్లిలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు